# 5

# అపొస్తలుల కార్యములు: సంఘ స్థాపన మరియు విస్తిరణ

## శీర్షిక

అనేక తర్జుమాలలో ఈ పుస్తకం పేరు "అపొస్తలుల కార్యములు." అయినా, యిది అపొస్తలుల అందరి అన్ని కార్యాలను యివ్వదు. కొంత మంది అపొస్తలుల కొన్ని కార్యాలను యిస్తుంది. ప్రత్యేకించి మొదటి భాగం పేతురు కార్యాలలో కొన్నింటిని, చివరి భాగంలో పౌలు యొక్క కార్యాలలో కొన్నింటిని యిది యిస్తుంది.

## పూర్వ చరిత్ర

అపొస్తలుల కార్యాలు సాధారణంగా చరిత్రగా విభాగింపబడింది; ఈ వర్గంలో క్రొత్త నిబంధనలో యిది ఒక్కటే పుస్తకం. పాత నిబంధనకు ఆదికాండంనుండి ఎస్తేరువరకు ఎలాగో ఆలాగే క్రొత్త నిబంధనకు మత్తయినుండి అపొస్తలుల కార్యములవరకు చారిత్రక ఆధారమునిస్తుంది. పౌలు రోములో తొలి చెరసాలలో ఉన్న కాలంతోను, పౌలు యొక్క రెండు, మూడు సువార్త ప్రయాణాల కాలక్రమంతోను పౌలు పత్రికలు ఫిట్ అవుతాయి.

లూకా సువార్తకును, అపొస్తలుల కార్యాలకును యివ్వబడిన పరిచయాల్లో (లూకా 1:1–4; అపొస్తలుల కార్యములు 1:1), అపొస్తలుల కార్యాలు లూకా సువార్తను కొనసాగించిన విషయం తేటపడుతుంది. రెండును వైద్యుడైయుండిన లూకాచేత వ్రాయబడినవే. నీవు అపొస్తలుల కార్య గ్రంథం చదువుతుండగా, "మేము" అనే లేఖన భాగాలను చూడు. పౌలు యొక్క సువార్త బృందంతో వైద్యుడైన లూకా కూడ కలిసి ఉన్నట్టు చూపుతాయి (లూకా: "క్రీస్తు, మనుష్య కుమారుడు" అనే వ్యాసాన్ని చూడు).

లూకా సువార్త, అపొస్తలుల కార్యాలును ఒకదానిమీద ఒకటి పడతాయి. లూకా సువార్త ప్రభువైన యేసు యొక్క ఆరోహణంతో ముగిస్తుంది. ఆరోహణానికి ముందుగా, ప్రభువైన యేసు యింకను అపొస్తలులతో ఉన్నట్టు, అపొస్తలుల కార్యములు 2లో ఆసక్తిని రేకెత్తించెడు సంభవాలకు పూర్వగాథను యిస్తుంది.

అపొస్తలుల కార్యములు 2 బైబిలుకు కేంద్రమైన అధ్యాయం. రాజ్యము, లేక సంఘం, బలముతో వచ్చునని ప్రభువు చెప్పారు (1:6–8; మార్కు 9:1). క్రీస్తు పునరుత్థానులైన తరువాత వచ్చిన యూదుల తొలి పెంతెకొస్తు దినాన శక్తి వచ్చింది (2:1–4) మరియు రాజ్యము స్థాపించబడింది (2:47; కొలొస్సయులకు 1:13; హెబ్రీయులకు 12:28). ఆ దినమున అనేక ప్రవచనాలు నెరవేర్చబడ్డాయి (లూకా 24:46–49; యెషయా 2:2, 3;

దానియేలు 2:44; యోవేలు 2:28నుండి.; వగైరాలు). సువార్త మొదటిసారిగా దాని సంపూర్ణ రూపంలో ప్రకటింపబడింది (2:14-36), రక్షింపబడడానికి జనులు ఏమి చేయాలో చెప్పబడ్డారు (2:37-41, 47), క్రొత్తగా క్రైస్తవులైనవారు కూడుకొనడానికిని, ప్రభువు సంఘంగా పని చేయడానికిని ఆరంభించారు (2:42-47).

ఆదినుండి, సంఘ స్థాపనమునకును దాని వ్యాప్తికిని పరిశుద్ధాత్మ యొక్క పని ప్రాముఖ్యమైయుంది. అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందారు (1:5), పెంతెకొస్తు దినాన (2:1-4), అద్భుతములు చేయడానికి వారు బలం పొందారు (2:4నుండి.; 3:1-10నుండి.; 5:12). అపొస్తలులు, తిరిగి కొందరు క్రైస్తవుల మీద చేతులుంచి అద్భుత శక్తులను వారికి యిచ్చారు (6:5, 6, 8; 8:6, 7, 13-18నుండి.). యేసును గూర్చి దైవ ప్రేరేపణ సందేశాన్ని యివి స్థిరపరచాయి (మార్కు 16:20; హెబ్రీయులకు 2:4). ఆత్మ యొక్క అద్భుతమైన పనితో పాటు, నీటిలో బాప్తిస్మం పొందినవారందరికి పరిశుద్ధాత్మ అను వరము వాగ్దానం చేయబడింది (2:38). విజయవంతమైన క్రైస్తవ జీవితానికి అద్భుతకరము కాని ఈ వరము అవసరమైయుంది (రోమా 8:13).

దైవప్రేరేపితులైన సువార్తికులు తొలుత యెరూషలేములో సాక్షులైయున్నారు (1-7), తరువాత యెరూషలేములోని చుట్టుపట్లనున్న ప్రాంతాలలో (8-12), ఆ మీదట "భూ దిగంత ములవరకు" (13-28). ఈ విభాగాలలోని తొలి రెండింటిలోను, యెరూషలేము కేంద్ర స్థానంగా దృష్టిని పొందింది. 13వ అధ్యాయంతో ఆరంభమై, అంతియొకయ కార్యకలాపానికి కేంద్రమైయ్యింది.

కొంత నిశ్చయతతో అపొస్తలుల కార్యాలు క్రీ.శ. 62 ప్రాంతంలో వ్రాయబడినట్టు చెప్పవచ్చు (లూకా: "క్రీస్తు, మనుష్య కుమారుడు" మీద వ్యాసం చూడు). ఈ రచన రమారమి 30 సంవత్సరముల చరిత్రను కవర్ చేస్తుంది. 1:6-8లో పుస్తకం యొక్క శ్రేష్ఠమైన సంగ్రహం కన్పిస్తుంది.

**అవుట్‌లైన్**

పరిచయము (1).

- I. సంఘ స్థాపనము, తొలి విస్తిరణ (2-12).
  - A. యెరూషలేములో సంఘం (2-7).
  - B. పాలస్తీనాలో సంఘం (8-12).

- II. నాగరిక ప్రపంచమంతటిలో సంఘ విస్తిరణ (13-28).
  - A. పౌలు తొలి సువార్త ప్రయాణం (13; 14).
  - B. యెరూషలేములో సభ కూడిక (15:1-35).
  - C. పౌలు రెండవ సువార్త ప్రయాణం (15:36-18:22).
  - D. పౌలు మూడవ సువార్త ప్రయాణం (18:23-21:14).
  - E. యెరూషలేములో పౌలు బంధింపబడి కైసరయలోని చెరసాలలో

(21:15–26:32).

F. పౌలు రోమా ప్రయాణం, రెండు సంవత్సరాలు బంధకాలు (27; 28).

**అపొస్తలుల కార్యాలనుండి పాఠాలు**

ఈ రచన యొక్క గుండె దాని ప్రసంగాలలో ఉంది. అపొస్తలుల కార్యములు 2లో పేతురు నిపుణత గల చర్చతో ఆరంభించి, "సిలువ వేయబడిన యేసుక్రీస్తు" ఎలా అందరికంటె అత్యధికంగా హెచ్చింపబడ్డారో పరిశీలనగా చదువు (1 కొరింథీయులకు 2:2). అపొస్తలుడు యూదులతో మాట్లాడినప్పుడు ఏ విధానాన్ని అనుసరించాడో, అపొస్తలుల కార్యములు 17లో పౌలు గ్రీకు తాత్వికులను ఎదుర్కొన్నప్పుడు ఎలా మాట్లాడాడో ఆ వ్యత్యాసాన్ని గమనించు. (క్రైస్తవ శ్రోతలకు ప్రసంగించిన ఒక ప్రసంగం, 20:17–35ను చూడు.)

అపొస్తలుల కార్య గ్రంథము "మార్పుల గ్రంథము" అని పిలువబడింది. పెంతెకొస్తు దినాన యూదులు (2), సమరయులు (8), ఐతియొపీయుడైన నపుంసకుడు (8), సౌలు (9; 22; 26), కొర్నేలీ, అతని యింటివారు (10; 11), లూదియ, ఆమె యింటివారు (16), చెరసాల నాయకుడు (16), కొరింథీయులు (18), మార్పులతో గ్రంథం నింపబడింది. ఈ వర్ణనలలో మార్పులు కన్పించినా, అవసరమైనవన్నీ ఒకే రకంగా ఉన్నాయి: వారికి సువార్త అందింపబడింది నమ్మారు, తమ పాపముల విషయంలో మారుమనస్సు పొందారు, బాప్తిస్మం పొందారు ఆ విధంగా సంఘంలో భాగమయ్యారు, యేసు రక్తముచే రక్షింపబడిన జనుల సంఘంగా అయ్యారు (20:28).

ఆది సంఘం అంత శీఘ్రంగా వృద్ధిచెందడానికి గల సంగతులను అపొస్తలుల కార్యాలు చదివేటప్పుడు గమనించడం ఒక పద్ధతి: ప్రకటించడంలో ధైర్యము, ప్రతి సభ్యుడు సువార్తను పంచుకొనడం, దేవుని మీద ఆధారపడడం, వగైరాలు. ప్రత్యేకించి ప్రార్థనపై ఆధారపడడాన్ని గమనించు: 1:14; 2:42; 3:1; 4:24; 6:4; మొదలైనవి.

## 3,000 మంది ఎలా రక్షింపబడ్డారు
## (అపొస్తలుల కార్యములు 2)

అపొస్తలుల కార్యములు 2లో మొదటి సువార్త ప్రసంగము, మొదటి మార్పు పొందినవారు, మొదటి సంఘ స్థాపన ఉంది. అట్టి సందర్భానికి, దేవుడు రంగాన్ని జాగ్రత్తగా సిద్ధపరచాడు. ఏర్పరచుకొన్న సమయం యూదుల పెంతెకొస్తు పండుగ. ఆ సమయంలో అనేకమందికి వినిపించవచ్చు. ఈ సందర్భానికి ఏర్పరచుకొనబడినవారు అపొస్తలులు (1:26–2:1). ఈ సమయంకొరకు ప్రభువు వారిని సిద్ధపరచారు. ఏర్పరచుకొనబడిన స్థలం దేవాలయం (లూకా 24:52, 53), అక్కడ ఏ ప్రత్యక్షతయైనా వెంటనే శ్రద్ధను ఆకర్షిస్తుంది.

కథ పరిశుద్ధాత్మ బాప్తిస్మంతో ఆరంభమౌతుంది (2:1–4). అపొస్తలులు భాషలతో

మాట్లాడసాగారు, అపొస్తలులు తాము నేర్చుకోని భాషలలో మాట్లాడారు (2:6, 8, 11). జనులు గుంపుగా పోగయ్యారు, నిశ్చేష్టులయ్యారు (2:6, 7, 12). ప్రతిదీ సంసిద్ధమైయుంది; పేతురు ముందుకొస్తాడు (మత్తయి 16:18, 19). ఆ దినాన "3,000 మంది ఎలా రక్షింపబడ్డారో" ఈ క్రింది సంభవాలను చూడు.

I. క్రీస్తును గూర్చి వినుటవలన (2:14–36).
   A. కొన్ని దినాలకు ముందు క్రీస్తును ఎరుగనవనినవాడే యిప్పుడు ఆయనను గూర్చి ప్రకటించ నిలిచాడు. పేతురు చర్చనీయాంశం, "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు." నేర్పుతో కూడిన అతని ప్రసంగాన్ని గమనించు:
      1. పరిచయం.
         ఎ. శ్రద్ధకై పిలుపు యివ్వబడింది (14 వ.).
         బి. అద్భుతమును గూర్చిన వివరణ (15–21 వచనాలు).
         సి. నివేదిత ప్రతిపాదన (22–24 వచనాలు). మూడు రుజువులు పరిచయం చేయబడ్డాయి:
            (1) ఆయన దైవమని యేసు అద్భుతాలు రుజువు చేశాయి (22 వ.; యోహాను 3:2 గమనించు).
            (2) ఆయన దైవమని నెరవేర్చబడిన ప్రవచనం రుజువు చేస్తుంది (23 వ.).
            (3) ఆయన దైవమని పునరుత్థానం రుజువు చేస్తుంది (24 వ.). ప్రసంగపు అంశం దీనితో సంబంధం కలిగియుంది.
      2. పునరుత్థానం ప్రవచింపబడింది (25–31 వచనాలు).
         ఎ. ఉత్తమ పురుషను ఉపయోగించి మృతులలోనుండి పునరుత్థానమును రాజైన దావీదు ప్రవచించాడు (25–28 వచనాలు).
         బి. దావీదు తనను గూర్చి మాట్లాడుకొనియుండడు, ఎందుకంటె అతని శరీరము చనిపోయి వారి మధ్యనే ఉంది (29 వ.).
         సి. మెస్సీయాకొరకు ప్రవచించేటప్పుడు దావీదు తరచుగా ఉత్తమ పురుషలోనే మాట్లాడాడు, అతడు క్రీస్తును గూర్చి మాట్లాడి యుండవచ్చు (30, 31 వచనాలు).
      3. పునరుత్థానపు వాస్తవం (32–35 వచనాలు).
         ఎ. అపొస్తలుల సాక్ష్యం (32 వ.; 1 కొరింథీయులకు 15:1నుండి.).
         బి. వారు చూస్తున్న అద్భుతపు రుజువు (33–35 వచనాలు).
      4. ముగింపు: యేసే క్రీస్తు అనే రుజువు కాదనలేనిది (36 వ.)!
   B. "యేసుక్రీస్తు దేవుని కుమారుడు" అనేది రక్షణకు కార్య కేంద్ర స్థానం,

ప్రకటన అంతటికి కార్య కేంద్రమైయుండాలి!

II. క్రీస్తునందు విశ్వసించుటవలన (2:37).
   A. వారు "హృదయంలో పొడవబడ్డారు"! పేతురు చెప్పినదాన్ని వారు నమ్మి నట్టున్నారు.
      1. దేవుని వాక్యం వినుటవలన విశ్వాసం కలుగును (రోమా 10:17). దేవుని వాక్యము హృదయాన్ని తుంచగల ఖడ్గమైయుంది (ఎఫెసీయులకు 6:17; హెబ్రీయులకు 4:12)!
      2. ప్రజలు అలా తాకబడినప్పుడే సువార్త రక్షించుటకు దేవుని శక్తియైయుంది (రోమా 1:16)!
   B. "జీవితంలో అతి గొప్ప ప్రశ్నను" అడగడంవలన వారు తమ విశ్వాసాన్ని ప్రదర్శించారు.
      1. అది ఆత్మకు సంబంధించినదైయుంది.
      2. అది నిత్యత్వానికి సంబంధించినది.

III. క్రీస్తుకు లోబడుటవలన (2:38–41ఎ).
   A. క్రీస్తు అధికారంతో తొలిసారిగా బదులివ్వబడింది (38 వ.).
      1. "మారుమనస్సు పొందుడి" – పాప స్వభావాన్ని మార్చుకొని నీ జీవితాన్ని మార్చుకొన తీర్మానించు.
      2. "ప్రతివాడును" – మినహాయింపేమీ లేదు.
      3. "బాప్తిస్మము పొందుడి" – నీటిలో ముంచడం పొందు.
      4. "యేసుక్రీస్తు నామమున" – ఆయన అధికారంలో.
      5. "పాపక్షమాపణ కొరకు" – నిన్ను చింపివేస్తున్న దోషాన్ని తొలిగించడానికి.
      6. "అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" – క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి సహాయము చేయు దేవుని ఆత్మ.
   B. అది ఎంతో ప్రాముఖ్యం గనుక, పేతురు వారిని యింకను హెచ్చరించాడు (39, 40 వచనాలు).
   C. యథార్థమైన హృదయాలు కలవారు పేతురు చెప్పినదాన్ని చేశారు (41ఎ వ.).

IV. క్రీస్తుకు వెంటనే లోబడడంవలన (2:41బి).
   A. ఆ దినాన వారు బాప్తిస్మం పొందారు.
   B. ఏమి చేయాలో నీవు ఎరిగినప్పుడు, చేయనాలస్యం చేయకు!

V. క్రీస్తువారి సంఘానికి చేర్చబడడం ద్వారా (2:41, 47).

A. వారు బాప్తిస్మం పొందినప్పుడు గత పాపములనుండి రక్షింపబడినవారై యున్నారు. వారిని దేవుడు తన సంఘమునకు చేర్చాడు.

B. సంఘము అని క్రొత్త నిబంధనలో మనం చదివేది క్రీస్తు రక్తముచేత రక్షింపబడిన ప్రజలైయున్నారు. సువార్తకు లోబడడంవలన నీవు కూడ ఆ సంఘంలో భాగమైయుండవచ్చు. దేవుడు నిన్ను తన సంఘానికి చేర్చుకుంటాడు. తప్పుడుదానికి ఆయన నిన్ను చేర్చనే చేర్చడు.

VI. క్రీస్తుతో కలిసి కొనసాగుటవలన (2:42).

A. మనం బాప్తిస్మం పొందిన తరువాత ఎలాటి జీవితం జీవించాలని క్రీస్తు కోరుతున్నాడో ఆలాటి జీవితం జీవించవలసిన అవసరముంటుంది (1 కొరింథీయులకు 15:58; ప్రకటన 2:10).

B. క్రీస్తునందున్న మన జీవితపు ప్రత్యేకమైన ముఖ వైఖరిలో కొనసాగించుట:

1. "అపొస్తలుల బోధ" – క్రొత్త నిబంధనలో కన్పించే ఉపదేశం.
2. "సహవాసము" – సంఘము యొక్క పనిలోను మన ఉమ్మడి పాలుపంపులు (కానుకలతో సహా).
3. "రొట్టె విరుచుటయందును" – ఈ సందర్భంలో, ప్రభురాత్రి భోజనంలో పాలుపుచ్చుకొనుట. దాన్ని అశ్రద్ధ చేయవద్దు (హెబ్రీయులకు 10:25).
4. "ప్రార్థన చేయుట" – ప్రభువుతో వీడని అన్యోన్య సంబంధం (1 థెస్సలొనీకయులకు 5:17).

ముగింపు

A. 3000 మంది బాప్తిస్మం ఆ దినాన పొందడం ఎంత ఉద్రేకం కలిగించేదిగా ఉంది! ఏదియెలాగున్నా, ఆ దినాన వందలు వేలకొలది మంది ఉన్నారు. ఎందుకు యింకా ఎక్కువమంది రక్షింపబడలేదు? మనం మాట్లాడుకుంటున్న సంగతులు వారు జరిగించలేదు!

B. నేడు నీవు రక్షింపబడగలవు – నేడు – ఆ 3000 మంది రక్షింపబడినట్టే!